**30-03-2024** ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - ప్రాణదానాన్ని ఇచ్చేవారు తండ్రే, వారు ఎటువంటి జ్ఞానాన్ని ఇస్తారంటే దాని ద్వారా ప్రాణదానము లభిస్తుంది, ఈ విధంగా ప్రాణదానాన్ని ఇచ్చే తండ్రిని ప్రేమగా స్మృతి చేయండి"

ప్రశ్న:- ఏ ఆధారముపై 21 జన్మల వరకు మీ భాండాగారాలన్నీ నిండుగా ఉంటాయి?

జవాబు:- సంగమయుగంలో పిల్లలైన మీకు ఏ జ్ఞానమైతే లభిస్తుందో, అది సంపాదనకు ఆధారము. ఈ చదువు ఆధారముపై భాండాగారాలన్నీ నిండుగా అయిపోతాయి. ఈ చదువు ద్వారా 21 జన్మల కొరకు సంతోషము లభిస్తుంది. అక్కడ ప్రాప్తి చేసుకోవాలి అనే కోరిక కలిగే వస్తువేదీ ఉండదు. బాబా జ్ఞాన దానాన్ని ఎలా ఇస్తారంటే, దాని ద్వారా ఎలా ఉన్న ఆత్మ ఎలా అయిపోతుంది.

ఓంశాంతి. భగవానువాచ - శివబాబా మమ్మల్ని చదివించడానికి వస్తారని సాలిగ్రామాలు భావిస్తారు. వారికే సృష్టి ఆదిమధ్యాంతాల గురించి తెలుసని పిల్లలకు తెలుసు. పిల్లలకు ఇప్పుడు ఏదీ కొత్త విషయముగా అనిపించదు. ఇప్పుడు అర్థమైపోయింది. మనుష్యులైతే అంతా మర్చిపోయి ఉన్నారు. ఎవరైతే చదివించారో, వారికి బదులుగా మొదటి నంబరులో చదువుకున్నవారి పేరును వేసేశారు. మీరు చదువుతూ-చదువుతూ ఈ విషయాన్ని నిరూపించాలి. ఇది భారత్ యొక్క శాస్త్రాల విషయమే, అంతేకానీ ఇతర ధర్మాల యొక్క శాస్త్రాల విషయము కాదు. భారత్ యొక్క శాస్త్రాలలోనే పొరపాటు జరిగింది. మీరు తప్ప ఈ విషయాలను ఇంకెవరూ నిరూపించలేరు. పిల్లలకు తెలుసు - ఇది అనాది డ్రామా, ఇది మళ్ళీ రిపీట్ అవుతుంది. మీరు మనుష్యులను తీర్చిదిద్దేందుకు పురుషార్థం చేస్తారు. మనుష్యులెప్పుడైతే తీర్చిదిద్దబడతారో అప్పుడు ప్రపంచమంతా తీర్చిదిద్దబడుతుంది. సత్యయుగము తీర్చిదిద్దబడిన కొత్త ప్రపంచము మరియు కలియుగము తీర్చిదిద్దబడని పాత ప్రపంచము. ఇది కూడా పిల్లలైన మీరు మంచి రీతిలో అర్థం చేసుకుంటారు మరియు ధారణ చేసి అర్థం చేయించేందుకు యోగ్యులుగా కూడా అవుతారు. ఇందులో చాలా రిఫైన్నెస్ (మెరుగుదల) కావాలి. బాబా మీకు ఎంత బాగా రిఫైన్ చేసి అర్థం చేయిస్తారు, తీర్చిదిద్దుతారు. తండ్రి అంటారు - మీరెప్పుడైతే తీర్చిదిద్దబడతారో, ఇక అప్పుడు నాకు మళ్ళీ తీర్చిదిద్దవలసిన అవసరం ఉండదు. మీరు అనార్యులుగా (సభ్యత లేనివారిగా) అయ్యారు, ఇప్పుడు ఆర్యులుగా అనగా దేవీ-దేవతలుగా అవ్వాలి. ఆ విధంగానైతే సత్యయుగంలోనే అవుతుంది. వారందరూ తీర్చిదిద్దబడినవారు, ఇప్పుడు తీర్చిదిద్దబడనివారు వారిని పూజిస్తారు. వారిని తీర్చిదిద్దబడినవారు అని మనము ఎందుకు అంటున్నాము అనేది ఎవరి బుద్ధిలోకి రాదు. అందరూ మనుష్యులే, తీర్చిదిద్దబడిన ఆర్యులు ఎవరైతే ఉన్నారో, వారే ఇప్పుడు పాడైపోయినవారిగా అయ్యారు. ఆర్యులు మరియు అనార్యులు. ఇకపోతే ఆ ఆర్యసమాజం అనేది ఒక మఠము మాత్రమే. ఈ విషయాలన్నింటినీ వృక్షము ద్వారా స్పష్టంగా అర్థం చేసుకోగలరు. ఇది మనుష్య సృష్టి రూపీ వృక్షము, దీని ఆయువు 5,000 సంవత్సరాలు. దీని పేరు కల్పవృక్షము. కానీ కల్పవృక్షము అన్న పదాన్ని విన్నప్పుడు మనుష్యుల బుద్ధిలోకి వృక్షము రాదు. మీకు వృక్షము యొక్క రూపంలో అర్థం చేయించారు. వారు కల్పము లక్షల సంవత్సరాలది అని అనేస్తారు. కానీ తండ్రి 5,000 సంవత్సరాలది అని అంటారు. ఒక్కొక్కరూ ఒక్కొక్క విధంగా దాని ఆయువును గురించి వినిపిస్తారు. పూర్తిగా అర్థం చేయించేవారు ఎవ్వరూ లేరు. శాస్త్రాలపై పరస్పరం ఎన్నో చర్చలు చేస్తారు. మీదైతే ఆత్మిక సంభాషణ. మీరు సెమినార్లు చేస్తారు, దానిని ఆత్మిక సంభాషణ అని అంటారు. అర్థం చేసుకునేందుకు ప్రశ్నోత్తరాల కార్యక్రమం కూడా చేస్తారు. బాబా మీకు ఏదైతే వినిపిస్తారో, దాని నుండే టాపిక్ లను (అంశాలను) తీసి మీరు అర్థం చేయిస్తారు. వారు ఏమి వినిపిస్తున్నారు అనేది కూడా మీరు వెళ్ళి వినండి, మళ్ళీ వచ్చి ఈ రకమైన వాదోపవాదాలు నడుస్తాయి అని వినిపించాలి.

మొదటైతే గీతా భగవంతుడు ఎవరు అన్నది అర్థం చేయించాలి. భగవంతుడైన తండ్రిని మర్చిపోయిన కారణంగా పూర్తిగా నష్టంలోకి వచ్చేసారు. పిల్లలైన మీకైతే తండ్రిపై ప్రేమ ఉంది. మీరు బాబాను స్మృతి చేస్తారు. బాబాయే ప్రాణదానాన్ని ఇచ్చేవారు, అంతే. వారు ఎటువంటి జ్ఞాన దానాన్ని ఇస్తారంటే, దాని ద్వారా ఎలా ఉన్నవారు ఎలా అయిపోతారు. కావున తండ్రిపై ప్రేమ ఉండాలి. బాబా మనకు ఇటువంటి కొత్త విషయాలను వినిపిస్తారు. మనము శ్రీకృష్ణుడిని ఎంతగా తలుచుకుంటాము, కానీ వారు ఏమీ ఇవ్వనే ఇవ్వరు. శ్రీనారాయణుడిని తలుచుకుంటారు, కానీ తలచుకోవడం వలన ఏమైనా జరుగుతుందా? మనమైతే నిరుపేదలుగానే ఉండిపోయాము. దేవతలు ఎంత సుసంపన్నులుగా ఉండేవారు. ఇప్పుడు అన్నీ కృత్రిమ వస్తువులే ఉంటున్నాయి. దేనికైతే ధర ఉండేది కాదో, దానికి ఈ

రోజు ధర ఏర్పడింది. అక్కడ ధాన్యము మొదలైనవాటికి ధర అనే విషయమే ఉండదు. అందరికీ తమ-తమ ఆస్తులు మొదలైనవి ఉంటాయి, ప్రాప్తించాలని కోరిక కలిగేలా అప్రాప్తి అన్న వస్తువేదీ ఉండదు. బాబా అంటారు - నేను మీ భాండాగారాలను నింపుతాను. మీకు ఎటువంటి జ్ఞానాన్ని ఇస్తానంటే దాని ద్వారా మీ భాండాగారము నిండిపోతుంది. జ్ఞానము సంపాదనకు ఆధారము అని మీ బుద్ధిలో ఉంది. జ్ఞానమే సర్వస్వము. ఈ చదువు ద్వారా మీరు ఎంత ఉన్నతులుగా అవుతారు! ఇది చదువు యొక్క భాండాగారము కదా. ఆ టీచర్లు చదివిస్తారు, దాని ద్వారా అల్పకాలికమైన సుఖము లభిస్తుంది. ఈ చదువు ద్వారా మీకు 21 జన్మల సుఖము లభిస్తుంది. పిల్లలైన మీకు ఎంతో సంతోషము ఉండాలి. ఇది అర్థం చేసుకోవడానికి సమయం పడుతుంది. అంత త్వరగా ఎవరూ అర్థం చేసుకోలేరు. కోట్లాదిమందిలో ఏ ఒక్కరో వెలువడతారు. అర్ధకల్పం మనుష్యులందరూ ఒకరినొకరు పడేసుకుంటూనే వచ్చారు. పైకి ఎక్కించేవారు ఒక్క తండ్రే. అనంతమైన చదువును చదివించేవారికి బదులుగా చదువుకునేవారి పేరును వేసేశారు. ప్రపంచానికి ఈ విషయాలను గురించి తెలియదు. భగవానువాచ, భగవంతుడు చదివించి వెళ్ళారు - అని అంటారు కానీ ఆ తర్వాత, వారి శాస్త్రము ఏదీ ఉండదు. సత్యయుగములో శాస్త్రాలు ఏవీ లేవు. ఇవన్నీ భక్తి మార్గపు శాస్త్రాలు. ఇది ఎంత పెద్ద వృక్షము. భక్తి యొక్క ఈ అనేక శాఖోపశాఖలు లేకపోతే వృక్షము అనే పేరు కూడా ఉండదు. ఇవన్నీ ధారణ చేయాల్సిన విషయాలు. మీరు ధారణ చేస్తారు. చదివించేవారైతే చదివించేసి మాయమైపోతారు. చదువుకున్నవారు వచ్చి విశ్వాధిపతులుగా అవుతారు. ఇవి ఎంత కొత్త విషయాలు. ఒక్క విషయము కూడా ఎవరి బుద్ధిలోనూ కూర్చోదు. విద్యార్థులైన మీరందరూ కూడా నంబరువారుగా ఉన్నారు, కొందరు పాస్ అవుతారు, కొందరు ఫెయిల్ అవుతారు. ఇది అనంతమైన పెద్ద పరీక్ష. మేము ఇప్పుడు బాగా చదువుకున్నట్లయితే కల్పకల్పాంతరాలు బాగా చదువుకుంటాము - అని మీకు తెలుసు. బాగా చదువుకునేవారే ఉన్నత పదవిని పొందుతారు. నంబరువారుగా అందరూ వెళ్తారు. మొత్తం క్లాస్ అంతా ట్రాన్స్ఫర్ అవుతుంది, నంబరువారుగా వెళ్ళి కూర్చుంటారు, ఈ జ్ఞానం కూడా ఆత్మలోనే ఉంది. మంచి లేక చెడు సంస్కారాలు ఆత్మలో ఉన్నాయి. శరీరమైతే మట్టి వంటిది. ఆత్మ నిర్లేపి అవ్వదు. 100 శాతము సతోప్రధానముగా మరియు 100 శాతము తమోప్రధానముగా ఎవరు ఉన్నారు అన్నది కూడా మీరు అర్థం చేసుకున్నారు. మొదట పేదవారిని పైకెత్తవలసి ఉంటుంది. వారు మొదట వస్తారు. ఆ గురువుల వద్ద ఉండే వారి మంచి-మంచి అనన్యులైన శిష్యులు ఎప్పుడైతే ఇక్కడకు వస్తారో అప్పుడు వారందరి బుద్ధి తెరుచుకుంటుంది. వీరంతా మా ఆకులే, వీరు మా నుండి వెళ్ళిపోతున్నారే అని చూస్తారు. ఇక్కడికి సంబంధించిన వారెవరైతే ఉంటారో, వారు అక్కడ నుండి బయటపడి ఇక్కడకు వచ్చేస్తారు. తండ్రి వచ్చి కొత్త వృక్షాన్ని ప్రారంభిస్తారు. ఎవరైతే ఇతర ధర్మాలలోకి వెళ్ళిపోయారో వారంతా తిరిగి వస్తారు. వారు మళ్ళీ తమ భారత్ లోకే వస్తారు. భారతవాసులుగానే ఉండేవారు కదా. మన శాఖకు చెందినవారు ఎవరైతే ఉంటారో వారంతా వచ్చేస్తారు. ముందు ముందు మీరు అన్నీ అర్థం చేసుకుంటూ ఉంటారు. ఇప్పుడు విదేశాల నుండి అందరికీ దెబ్బ తగులుతూ ఉంటుంది. ఎక్కడెక్కడైతే బయటినుండి విదేశాలకు వెళ్ళినవారు ఉన్నారో, వారిని విదేశాలవారు అక్కడి నుండి తరిమేస్తూ ఉంటారు ఎందుకంటే వాళ్ళు ఎలా భావిస్తారంటే - బయటినుండి వచ్చిన వాళ్ళు చాలా షావుకార్లుగా అయిపోయారు, ఇక్కడివాళ్ళు పేదవారిగా అయిపోయారు అని.

చివరిలో అందరూ తమ-తమ ధర్మాలలోకి వెళ్ళాల్సి ఉంటుంది. చివరికి అందరూ తమ-తమ ఇళ్ళ వైపు పరుగెడతారు. విదేశాలలో ఎవరైనా మరణిస్తే వారిని భారత్ కు తీసుకువస్తారు ఎందుకంటే భారత్ ఫస్ట్ క్లాస్ పవిత్ర భూమి. భారత్ లోనే కొత్త ప్రపంచము ఉండేది. ఈ సమయంలో దీనిని నిర్వికారీ ప్రపంచము అని అనము. ఇది వికారీ ప్రపంచము. అందుకే ఓ పతిత-పావనా రండి, వచ్చి మమ్మల్ని పావనంగా చేయండి అని పిలుస్తారు. ప్రపంచమైతే ఇదే కానీ ఈ సమయంలో ప్రపంచంలో పావనమైనవారు ఎవరూ లేరు. పావన ఆత్మలు మూలవతనంలో ఉంటారు. అది బ్రహ్మ మహాతత్వము. అందరూ పావనముగా అయి అక్కడకు వెళ్తారు, ఆ తర్వాత పాత్రను అభినయించేందుకు నంబరువారుగా వస్తారు. ఆది సనాతన దేవీ-దేవతా ధర్మము పునాది. ఆ తర్వాత దాని నుండి మూడు శాఖలు వెలువడతాయి. ఇదైతే దేవతా ధర్మము, ఇది శాఖ ఏమీ కాదు. మొదట ఈ పునాది ఉంటుంది, ఆ తర్వాత దీని నుండి మూడు శాఖలు వెలువడతాయి. ముఖ్యమైనవి నాలుగు ధర్మాలు. అన్నింటికన్నా మంచి ధర్మము ఈ బ్రాహ్మణ ధర్మము. దీనికి ఎంతో మహిమ ఉంది. వజ్రతుల్యంగా మీరు ఇక్కడే అవుతారు. తండ్రి మిమ్మల్ని ఇక్కడ చదివిస్తారు, కావున మీరు ఎంత గొప్పవారు. దేవతలకన్నా బ్రాహ్మణులైన మీరు ఎంతో జ్ఞానసంపన్నులు. ఇది అద్భుతము కదా. మనము ఏ జ్ఞానాన్ని అయితే తీసుకుంటున్నామో అది మనతోపాటు వస్తుంది, ఆ తర్వాత అక్కడ జ్ఞానాన్ని మర్చిపోతారు. మొదట మనము ఏమి చదివేవారము, ఇప్పుడు మనము ఏమి చదువుతున్నాము అనేది మీకు తెలుసు. ఐ.సి.ఎస్. కు చదివేవారు అప్పుడు ఏం చదువుతారు, ఆ తర్వాత ఏం చదువుతారు? తేడా అయితే ఉంటుంది కదా. ముందు ముందు మీరు ఎన్నో కొత్త పాయింట్లను వింటారు. ఇప్పుడే వాటిని తెలియజేయరు. వాటిని వినే పాత్ర ముందు ముందు ఉంది.

జ్ఞానానికి సంబంధించిన పాత్ర ఎప్పుడైతే పూర్తవ్వవలసి ఉంటుందో అప్పుడు ఆ సమయంలో మేము కూడా బాబా జ్ఞానాన్ని ధారణ చేస్తాము అని బుద్ధిలో ఉంటుంది. అప్పుడు మన పాత్ర స్వర్గములో ప్రారంభమైపోతుంది, వారి పాత్ర పూర్తయిపోతుంది. బుద్ధిలో చాలా మంచి ధారణ ఉండాలి. స్మరణ చేస్తూ ఉండండి, తండ్రిని స్మృతి చేస్తూ ఉండండి. స్మృతి లేకపోతే తక్కువ పదవిని పొందుతారు. తండ్రిని స్మృతి చేస్తూ-చేస్తూ శరీర భానము తొలగిపోతుంది. సన్యాసులు కూడా ఈ అవస్థను అభ్యాసము చేస్తూ-చేస్తూ శరీరాన్ని వదిలేస్తారు. కానీ వారి మార్గము వేరు, అందుకే వారు మళ్ళీ జన్మ తీసుకోవలసి వస్తుంది. వారు బ్రహ్మములో లీనమైపోయారని, అందుకే మళ్ళీ తిరిగి రాలేరని వారి అనుచరులు భావిస్తారు. తండ్రి అర్థం చేయిస్తున్నారు - ఎవ్వరూ తిరిగి వెళ్ళలేరు. చివరిలో ఎప్పుడైతే నటులందరూ స్టేజ్ పైకి వస్తారో, అప్పుడే తిరిగి ఇంటికి వెళ్తారు. అది హద్దులోని వినాశీ నాటకము, ఇది అనంతమైన అవినాశీ నాటకము. మీరు బాగా అర్థం చేయించవచ్చు, ఈ డ్రామా ఒక పేను వలె మెల్లగా నడుస్తుంది. వారేమో చిన్న-చిన్న డ్రామాలను తయారుచేస్తారు. అసత్యమైన ఫిల్మ్ లను తయారుచేస్తారు. వాటిలో కొన్ని మంచి విషయాలు కూడా ఉంటాయి, ఉదాహరణకు విష్ణు అవతరణను కూడా చూపిస్తారు. అలాగని ఎవరో పై నుండి దిగి వస్తారని కాదు. లక్ష్మీ-నారాయణులు పాత్రను అభినయించడానికి వస్తారు, అంతేకానీ పై నుండి ఎవరూ దిగి రారు. ఇప్పుడు పిల్లలైన మిమ్మల్ని తండ్రి చదివిస్తారు, అప్పుడు ఈ విషయాలన్నింటినీ మీరందరూ అర్థం చేసుకోగలుగుతారు. మొదట మీరందరూ తుచ్ఛబుద్ధి కలవారిగా ఉండేవారు. ఎప్పుడైతే తండ్రి అర్థం చేయించారో, అప్పుడు మీ కపాలము తెరుచుకుంది. ఇంతకాలము ఏదైతే విన్నారో అది ఎందుకూ ఉపయోగపడనిది, మీరు ఇంకా ఎక్కువ పడిపోతూ వచ్చారు, అందుకే మీరు అందరితో వ్రాయిస్తారు. ఎప్పుడైతే వారు వ్రాసి ఇస్తారో, అప్పుడు వారి బుద్ధిలో ఎంతో కొంత కూర్చుంది అని అర్థం చేసుకోవచ్చు. బయటి నుండి వస్తారు, ఫారమ్ నింపిస్తే అప్పుడు వారు మన కులానికి చెందినవారా కాదా అనేది తెలుస్తుంది. ముఖ్యమైన విషయము తండ్రిని తెలుసుకోవడము. తప్పకుండా కల్పకల్పము తండ్రి మనల్ని చదివిస్తారని అర్థం చేసుకోవాలి. మీరు ఎప్పటి నుండి పవిత్రముగా అయ్యారు అని వారిని అడగాలి. అంత త్వరగా బాగవ్వరు. ఘడియ-ఘడియ మాయ పట్టుకుంటుంది. వీరు అపరిపక్వంగా ఉన్నారు అని గమనిస్తే అది మింగేస్తుంది. కొందరు మహారథులను కూడా మాయ మింగేస్తుంది. శాస్త్రాలలో కూడా ఇప్పటి ఉదాహరణే ఉంది. మందిరాలలో కూడా గుర్రపు స్వారీ చేసేవారిని, మహారథులను, పాదచారులు మొదలైనవారిని చూపిస్తారు. మీరు ఇప్పుడు మీ స్మృతిచిహ్నాలను చూస్తారు. ఎప్పుడైతే మీరు అలా తయారైపోతారో, అప్పుడు భక్తి ఎగిరిపోతుంది. మీరు ఎవరి కాళ్ళకూ నమస్కరించరు. దేవతలు ఎక్కడికి వెళ్ళారు, వారి చరిత్రను గురించి చెప్పండి అని మీరు అడుగుతారు. బాబా పిల్లలైన మిమ్మల్ని జ్ఞానస్వరూపులుగా తయారుచేసారు కావుననే మీరు ఆ ప్రశ్న అడుగుతారు, మరి ఆ నషా ఉండాలి. పాస్ విత్ ఆనర్ లుగా 8 మందే అవుతారు. ఇది చాలా పెద్ద పరీక్ష. స్వయాన్ని చూసుకోవాలి - నా ఆత్మ పవిత్రముగా అయ్యిందా? ఎప్పుడైతే యోగము ఉంటుందో, అప్పుడే బ్యాటరీ నిండుతుంది. తండ్రితో యోగము ఉన్నట్లయితే సతోప్రధానముగా అవుతారు. తమోప్రధాన ఆత్మ తిరిగి వెళ్ళలేదు.

ఇది కూడా డ్రామాయే. అక్కడ దుఃఖాన్ని ఇచ్చే వస్తువేదీ ఉండదు. గోవులు కూడా సుందరముగా ఉంటాయి. శ్రీకృష్ణునితో పాటు ఎంత సుందరమైన గోవులను చూపిస్తారు. గొప్ప వ్యక్తుల యొక్క ఫర్నీచర్ కూడా సుందరంగా ఉంటుంది. గోవులు మంచి పాలను ఇస్తాయి, అందుకే పాల నదులు ప్రవహిస్తాయి. ఇప్పుడు ఇక్కడ అవి లేవు. ఇప్పుడు మీరు జ్ఞానస్వరూపులుగా అయ్యారు. ఈ ప్రపంచాన్ని మీరు తుచ్ఛమైనదిగా భావిస్తారు. దీని చెత్త అంతా స్వాహా అవ్వనున్నది. ఆ తర్వాత ఈ చెత్త అంతా తొలగిపోయి అందరూ స్వచ్ఛంగా అయిపోతారు. మనం మన రాజధానిలోకి వెళ్ళిపోతాము, దాని పేరు స్వర్గము. వినడంతోనే సంతోషం కలుగుతుంది. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఈ తీర్చిదిద్దబడని పాత ప్రపంచాన్ని తీర్చిదిద్దేందుకు స్వయాన్ని తీర్చిదిద్దుకోవాలి, తమ బుద్ధిని తండ్రి స్మృతి ద్వారా రిఫైన్ చేసుకోవాలి.

2. పరస్పరం ఆత్మిక సంభాషణను చేసుకోవాలి, అంతేకానీ వాదోపవాదాలు కాదు. జ్ఞానాన్ని దానము చేసి సర్వుల భాండాగారాలను నిండుగా చెయ్యాలి.

వరదానము:- స్వమానమనే సీటుపై స్థితులై శక్తులను ఆర్డర్ అనుసారంగా నడిపించే విశాల బుద్ధీ భవ

తమ విశాల బుద్ధి ద్వారా సర్వశక్తుల రూపీ సేవాధారులను సమయానికి కార్యములో వినియోగించండి. ఏయే టైటిల్స్ అయితే డైరెక్టుగా పరమాత్మ ద్వారా లభించాయో, వాటి నషాలో ఉండండి. స్వమానమనే స్థితి రూపీ సీట్ పై సెట్ అయ్యి ఉన్నట్లయితే సర్వశక్తులు సేవ కొరకు సదా హాజరై ఉన్నట్లు అనుభవమవుతుంది. మీ ఆజ్ఞ కోసం ఎదురు చూస్తూ ఉంటాయి. కావున వరదానాన్ని మరియు వారసత్వాన్ని కార్యములో వినియోగించండి. యజమానులుగా అయ్యి, యోగయుక్తులుగా అయ్యి యుక్తియుక్తమైన సేవను ఆ సేవాధారుల నుండి తీసుకున్నట్లయితే సదా రాజీగా ఉంటారు, పదే-పదే అర్జీ వేయరు.

స్లోగన్:- ఏ కార్యమునైనా ప్రారంభించే కంటే ముందు విశేషంగా ఈ స్మృతిని ఇమర్జ్ చేసుకోండి - సఫలత శ్రేష్ఠ బ్రాహ్మణ ఆత్మనైన నా జన్మ సిద్ధ అధికారము.